Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
T.Satyanarayana
Cell: 93953 85229
86887 83383
HMDA, DTCP,
Layout Approvals,
Building Permissions,
Construction Drawing,
Estimations,
Valuations
RERA Approvals,
All GHMC Works,
We Undertake Building,
Constructions & Development,
Bank Loans
Building Elevation Designs
hmda GHMC
# K P Towers,Above Telangana State Co-Operative Apex bank,
Brahmanapally road,Ragannaguda,Turkayamjal, Rangareddy-Dist-501510.

తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
మంగళవారం 24 సెప్టెంబర్ - 2024

# ప్రజావాణికి 62 ఫిర్యాదులు

## - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక


3లో

# సీఎం విరాళం చెక్కు అందించిన సూపర్ స్టార్ మహేష్ బాబు

**శాసనసభ ప్రతినిధి :** వరద బాధితుల సహాయార్థం అగ్ర నటుడు మహేశ్ బాబు ముఖ్యమంత్రి సహాయ నిధికి 50 లక్షల రూపాయల విరాళం అందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీ హిల్స్ లో ఆయన నివాసంలో కలిసిన మహేశ్ బాబు ఈ మేరకు విరాళం చెక్కు అందజేశారు. ఏషియన్ మహేష్ బాబు సినిమాస్ తరపున మరో 10 లక్షల రూపాయలు విరాళం అందజేశారు. మహేశ్ వెంట సతీమణి నమ్రత కూడా ఉన్నారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలిచి ఔదార్యం చాటుకున్న వారిని ముఖ్యమంత్రి అభినందించారు.



# మాసబ్‌చెరువు ఎఫ్టీఎల్‌లో నిర్మాణాల జోరు

## - బఫర్ జోన్‌లో యథేచ్ఛగా బహుళ అంతస్థుల కట్టడాలు
## - చెరువుకి ఆనుకొని కొనసాగుతున్న నిర్మాణాలు
## - పట్టించుకోని పాలకులు, చోద్యం చూస్తున్న అధికారులు

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 23:(శాసనసభ ప్రతినిధి) :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాలువలు, కుంటలు, చెరువుల రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం హైడ్రాను తీసుకొచ్చింది. చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరికలు జారీ చేస్తూ... కోట్ల రూపాయలతో నిర్మించిన భవనాలను ఎలాంటి నోటీసులు లేకుండా కూల్చివేతలు చేపట్టింది. హైదరాబాద్‌లో పలు కూల్చివేతలతో హైడ్రా హడావుడి చేస్తుంటే... నగరానికి కూతవేటు దూరంలో ఉన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అతిపెద్ చెరువుల్లో ఒకటైన తుర్కయంజాల్‌లోని మాసబ్‌చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమార్కులు దర్జాగా బహుళ అంతస్తులు నిర్మాణాలు బహిరంగంగా చేపడుతున్నారు. సాగర్ రహదారి పక్కన చెరువుకి పూర్తిగా ఆనుకుని సెల్లార్‌తో పాటు జీ ప్లస్-2తో ఓ భవన నిర్మాణాన్ని గడిచిన నాలుగైదు నెలలు నుంచి ఓ వ్యక్తి రాజమార్గంలో నిర్మిస్తున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్, వరంగల్, ఖమ్మం తదితర ప్రాంతాలలో ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో చేపట్టిన పలు భవనాలను ఇప్పటికే అధికారులు నేలమట్టం చేశారు. అయినా ఎలాంటి బెదురులేకుండా ఇక్కడ బహిరంగంగా నిర్మాణం జరుగుతోంది. అయినా సరే సంబంధిత శాఖల అధికారులు ఎవరూ ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం స్థానిక ప్రజలు, మాసబ్ చెరువు పరిరక్షణ కమిటీ సభ్యులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణాలకు అన్ని శాఖలకు సంబంధించిన పూర్తిస్థాయి అనుమతులు ఉన్నా ఆదివారం హైదరాబాద్‌లోని పటాన్ చెరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణారెడ్డిపేటలో ఐదు అంతస్తుల భవనాన్ని ఎలాంటి నోటీసులివ్వకుండా హైడ్రా అధికారులు నేలమట్టం చేశారు. ఇది ఇలా ఉండగా చెరువులలో బఫర్ జోన్ ప్రాంతంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న భవన నిర్మాణదారులకు కనీసం నోటీసు కూడా జారీ చేయాల్సిన అవసరం లేదని బఫర్ జోన్ పరిధిలో నిర్మాణం జరుగుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు నిర్ధారిస్తే అది ఎంతటి భవనాన్నైనా నిర్దాక్షణంగా కూల్చేయమని హైకోర్టు నాలుగు రోజుల క్రితం తీర్పును వెలువరించింది. అలాగే నీటిపారుదల శాఖ చట్టం 1357 ఎఫ్ యు/ఎస్ పార్ట్-8 సెక్షన్ 49.1 (ఎ), సెక్షన్ 50.1(ఏ) నిబంధనలు ప్రకారం సరస్సులు, కొలనులు, చెరువుల పరిరక్షణ చట్టం వాల్టాను అనుసరించి నీటి వనరులు దాని అనుబంధ ప్రాంతాలలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని అలాగే వాటి రూపురేఖలు కూడ మార్చవద్దని కఠినమైన నిబంధనలు ఉన్నాయి. ఈ విషయమై హైడ్రా చైర్మన్ రంగనాథ్ మాట్లాడుతూ రెండవ దశలో బఫర్ జోన్లో కొనసాగుతున్న నిర్మాణాలపై తాము రాష్ట్రవ్యాప్తంగా దృష్టి సారిస్తామని శనివారం ఓ ప్రకటనలో వెలువరించారు. ఇన్ని నిబంధనలు నిర్మాణాలకు అడ్డుపడుతున్నా సంబంధిత శాఖల అధికారులు మాత్రం ఇవేమీ తమకు వర్తించవు, తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తూ భవన నిర్మాణం చేపట్టడం చర్చనీయాంశం అయింది. ఈ అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అన్ని అనుమతులు ఉన్నాయని భవన నిర్మాణదారులు చెబుతున్నా.. ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. ఈ కోవలోనే రాష్ట్రవ్యాప్తంగా అందరికీ వర్తించిన నియమాలే తుర్కయంజాల్‌లోనూ వర్తిస్తాయని, తక్షణమే సంబంధిత శాఖల అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని చెరువు పరిరక్షణ సమితి నేతలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్ ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

### 'నకిలీ ఎన్వోసీలతో అనుమతులు'

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి శోభానగర్‌లోని సర్వే నెంబర్ 475 పూర్తిగా ఎఫ్టీఎల్‌లో ఉంటుంది. అయితే సాగర్ రహదారికి కూతవేటు దూరంలో ఉండటం, రవాణా, రోడ్ల సౌకర్యం మెరుగ్గా ఉండటంతో ఈ ప్రాంతంలో నివాసం ఏర్పరుచుకునేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. అయితే ఈ సర్వే నెంబర్ ఎఫ్టీఎల్‌లో ఉంటుందన్న విషయం తెలియక చాలా మంది ప్లాట్లు కొనుగోలు చేశారు. అయితే సదరు ప్లాట్ల యజమానులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. ఎలాగైనా ఇళ్లు నిర్మించుకుంటే తమ ప్లాట్లు తమకు దక్కుతాయన్నా ఉద్దేశంతో తప్పుడు మార్గాలను అనుసరిస్తున్నట్లు తెలుస్తోంది. తుర్కయంజాల్‌లోని కొందరు ఎల్టీపీలు వీరికి తప్పుడు మార్గాన్ని చూపుతున్నారని గుసగుసలు విన్పిస్తున్నాయి. ఇరిగేషన్ శాఖ నుంచి తీసుకోవాల్సిన నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను నకిలీది సృష్టించినట్లు పలువురు చెబుతున్నారు. బిల్డింగ్ పర్మిషన్ సమయంలో ఈ ఎన్వోసీ సమర్పించాల్సి ఉంటుంది. ఓ నకిలీ సర్టిఫికెట్ సృష్టించి, దాన్నే మార్ఫింగ్ చేసి పదుల సంఖ్యలో ఇళ్లకు అదే ఎన్వోసీని జత చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా ఇలాంటి తప్పుడు వ్యక్తుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.


బఫర్ జోన్ లో నిర్మాణం


మాసబ్‌చెరువు ఎఫ్టీఎల్‌లో నిర్మాణం

శాసనసభ

మంగళవారం 24 సెప్టెంబర్ - 2024

## ఇబ్రహీంపట్నం వైపు హైడ్రా కన్ను

### స్థానిక అధికారులతో ఆకస్మిక తనిఖీ..



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23,(శాసన సభ ) :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో హైడ్రా ఆకస్మిక తనిఖీ చేపట్టింది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరిగూడ, పోచారం, చర్ల పటేల్ గూడా గ్రామాల్లో ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న నిర్మాణాలను క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. అక్రమ నిర్మాణాలను తాము కూల్చేయకముందే యజమానులే సరైన నిర్ణయం తీసుకోవాలంటూ హెచ్చరికలు జారీ చేసింది. హైడ్రా బృందంతో పాటు ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## రోడ్లుఇలా ప్రయాణం సాగించేది ఎలా...?

### - అధ్వానంగా మారిన గ్రామాల్లోని ప్రధాన రోడ్లు



**చింతపల్లి, సెప్టెంబర్ 23 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** గ్రామీణ ప్రాంతాల రహదారుల అభివృద్ధికి కృషి చేస్తామని సమయం వచ్చినప్పుడల్లా హామీలిచ్చిన పాలకులు ఉపన్యాసాలకే పరిమితం అయ్యారు తప్ప ఆచరణలో ఎక్కడా కానరాలేదు. మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారులను పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతుంది. రోడ్లన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఏళ్ల తరబడి అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. పర్యావసానంగా మండ ల ప్రజలకు ఏళ్ల తరబడి అవస్థలు తప్పడం లేదు. మండలంలోని ఘడియ గౌరారం, వింజమూరు, వర్కాల, బద్దంవారి గూడెం, కురంపల్లి, కిష్టరాయినిపల్లి, రాయినిగూడెం, నరసింహ్మపురం వివిధ గ్రామాల రహదారులు భారీ ఇసుక టిప్పర్లు నడిచి లోతైన గుంతలు ఏర్పడి వర్షం నీటితో నిండి అధ్వానంగా కనిపిస్తున్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా రహదారులు దమ్ము పొలాల్లా



తయారయ్యాయి. వర్షపునీరు రహదారిపై గుంతల్లో నిలిచిపోవడంతో చెరువులను తలపిస్తూ రహదారు లపై ప్రయాణం చేయాలంటే సాహసం చేయాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామ రహదారులు గుంతలుగా ఏర్పడి బురదమయమై ప్రస్తుతం ఈ రహదారులు రాళ్లుతేలి దర్శనమిస్తున్నాయి. దీంతో స్కూల్ బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, స్పందించి గ్రామీణ ప్రాంతాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, రహదారుల అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రెసిడెన్సియల్ పాఠశాలలో సభ్యత్వ నమోదు : యూటిఎఫ్



**దేవరకొండ సెప్టెంబర్ 23 శాసనసభ న్యూస్ ప్రతినిధి :**దేవరకొండ నియోజకవర్గం లోని రెసిడెన్సియల్ పాఠశాలలో సోమవారం యూటిఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ డి ఏ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు ఈ కార్యక్రమం లో పొట్ట ప్రేమయ్య, చిన్న ముత్యాలు, వెంకటయ్య, ప్రశాంత్, శ్రీను,సతీష్, రవీందర్, తదితరులు ఉన్న ఉన్నారు

## ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం







**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** పట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్మన్ బర్ల మంగా జగదీశ్వర్ యాదవ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై రైతులకు, గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్, మార్కెట్ యార్డ్ సెక్రటరీ సంతోష్,ఎన్ ఎస్ జి కమాండర్స్ ఇతర అధికారులతో కలిసి రైతు సోదర, సోదరీమణులతో ఏర్పాటు చేసిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై అవగాహన కల్పించి పారిశుధ్యం పై ప్రతిజ్ఞ చేయించారు . అనంతరం వెజిటేబుల్ మార్కెట్ లో ఉన్న సదుపాయాలపై, పరిసరాల పరిశుభ్రతపై రైతులతో గవర్నమెంట్ హాస్పిటల్ పరిసరాలలో చెట్లు నాటి వాటిని పరిరక్షించి క్లీన్ గా ఉంచవలసిందిగా ప్రజలందరికీ మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి కోరారు.

## విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని రిలే నిరాహార దీక్ష : ఎస్ఎఫ్ఐ

### ప్రభుత్వాలు మారిన పేద విద్యార్థుల బతుకులు మారవా...? ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్

**దేవరకొండ సెప్టెంబర్ 23 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ ప్రజాతంత్ర బాధ్యులు నల్ల వెంకటయ్య ఈ దీక్షలో కూర్చున్న సభ్యులకు పూలమాలలు వేసి ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్నట్టుగా రాష్ట్రంలో 540 గురుకులాలు ఉంటే ఆ గురుకులాల సమస్యల ను పట్టించుకునే నాధుడే కరువయ్యారనిన్నారు స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకునే విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉంటే పై చదువులు ఎలా సాధ్యమని ఆవేదన వ్యక్తపరిచారు అదేవిధంగా సంక్షేమ వసతి గృహాలలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థులకు 33 రూపాయల అరవై పైసలు తోటి మూడు పూటల భోజనం పెట్టడం ద్వారా పౌష్టికాహారం ఎలా సాధ్యమవుతుంది న్నారు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా మేస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు అత్యాచారాలు దొంగతనాలు చేసిన వారికి నిందితులకు 50పై చిలుకు రూపాయల తోటి మూడు పూట భోజనం పెడుతున్నారంటే విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ ఉన్నట్టుగా స్పష్టంగా కనబడుతుంది విద్యార్థుల సమస్యలు తెలియజేయడమంటే ఇంతవరకు కూడా కొత్త ప్రభుత్వం లో విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం చాలా దుర్మార్గమైన విషయమని తక్షణమే విద్యాశాఖ నియమించాలని అన్నారు, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ విద్యారంగా సమస్యలు పరిష్కరానికి చేసే ఈ దీక్ష ఇంతటితో ఆగదు ఈనెల 27 న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను ఐక్యం చేసి చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నామన్నారు సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు ఉదృతం



చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ,పొట్ల రాకేష్,జిల్లెల్ల ఇద్ది రాములు,నెర్లపల్లి జైచరణ్,గోలి శివ,ఉంగరాలు శివయ్య, నేలపల్లి భాను,కావ్య,నందిని,మంజుల, మహేశ్వరి,రామావత్ చరణ్ తేజ్, మనోహర్,అశోక్, తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలి : కమిషనర్ అమరేందర్ రెడ్డి.





**తుర్కయంజాల్ / శాసనసభ :** తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని ప్రజలందరు, మొక్కలను నాటి పర్యావరణంను కాపాడాలని కమిషనర్ అమరేందర్ రెడ్డి అన్నారు.. "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమంలో భాగంగా, సోమవారం పుర పరిధిలోని 14వ వార్డు ఇంజాపూర్ లోని, ఎస్. ఎస్ పాఠశాల విధ్యార్ధులతో కలసి మొక్కలు నాటారు ఈ సంధర్భంగా విద్యార్థులతో మొక్కలు నాటించే కార్యక్రమాలను, పురపరిధిలోని అన్నీ పాఠశాలల యాజమాన్యం పాటించాలన్నారు. మొక్కలు నాటడం, పుర ప్రజల నైతిక బాధ్యత అని, భవిష్యత్ ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ధారావత్ శ్రీనివాస్ నాయక్,ఆర్. ఓ శ్రీనివాసులు, ఈ. ఈ.హరీష్ వార్డు అధికారి కృష్ణవేణి, బిల్ కలెక్టర్ శ్రీనివాస్, పుర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి 62 ఫిర్యాదులు

## - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక



**రంగారెడ్డి, జిల్లా కలెక్టరేట్ సెప్టెంబర్ 23 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులకు సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ( 62) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కె.శశాంక కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రజాపాలన నుండి జిల్లాకు వచ్చిన ఫిర్యాదులను కూడా వెనువెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల వివరాలను నమోదుకై రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు.రిజిస్టర్ లో నమోదు చేయడం ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి వాటిలో ఎన్ని పరిష్కరించడం జరిగిందని, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని తెలుస్తుందని తెలిపారు. ప్రజావాణికి వచ్చేటప్పుడు ఆయా శాఖల జిల్లా అధికారులు రిజిస్టర్ తీసుకొని, ప్రజావాణి కార్యక్రుమానికి హాజరుకావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రంగా రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన చిలుక మధు...





**తుర్కయంజాల్ సెప్టెంబర్ 23 (శాసనసభ ) :** గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన చిలుక మధుసూదన్రెడ్డి సోమవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులువేం నరేందర్ రెడ్డి ని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి,మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకానికి సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వైస్ చైర్మన్ సిహెచ్ .బాస్కర చారి..మార్కెట్ డైరక్టర్లు మేకం లక్ష్మి..మచ్చేందర్ రెడ్డి..రఘుపతి రెడ్డి,గణేష్ నాయక్,నరసింహ..బండి మధుసూదన్ రావు,నవరాజ్,గోవర్ధన్ రెడ్డి..వెంకట్ గుప్త తదితరులు ఉన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి మహేందర్రెడ్డి జన్మదిన వేడుకలు.

## శుభాకాంక్షలు తెలిపిన గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి.



**తుర్కయంజాల్, సెప్టెంబర్ 23( శాసనసభ ) :** మాజీమంత్రి, శాసనమండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి శాలువాతో సన్మానించి బొకే జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకలో వైస్ చైర్మన్ సిహెచ్ .బాస్కర చారి.మార్కెట్ డైరక్టర్లు మేకం లక్ష్మి..మచ్చేందర్ రెడ్డి..రఘుపతి రెడ్డి.గణేష్ నాయక్ .నరసింహ..బండి మధుసూదన్ రావు.నవరాజ్.గోవర్ధన్ రెడ్డి.. వెంకట్ గుప్త తదితరులు ఉన్నారు.

# మంత్రి పొన్నంకు మోడల్ స్కూల్ విద్యార్థుల ధన్యవాదాలు



**శాసనసభ న్యూస్ ప్రతినిధి :** హనుమకొండ జిల్లా పర్యటనకు వెళ్లి వస్తున్న తెలంగాణ బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మార్గమధ్యంలో మోడల్ స్కూల్ విద్యార్థులు కలిశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నంకు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు. పలు కార్యక్రమాల్లో భాగంగా కాంగ్రెస్ నేత పొన్నం ప్రభాకర్ హనుమకొండ జిల్లాలో పర్యటించారు. అనంతరం తిరుగు ప్రయాణంలో గోపాల్ పూర్ నుంచి ఎల్కతుర్తి వెళుతూ మార్గమధ్యంలో రోడ్డు మీద ఉన్న బస్సు కోసం వేచి చూస్తున్న ఎల్కతుర్తి మోడల్ పాఠశాల విద్యార్థులను చూసి కారు ఆపారు. వారితో వెళ్లి ముచ్చటించారు.గతంలో మోడల్ స్కూల్ విద్యార్థులకు ప్రత్యేక బస్సులు అడిగినపుడు విద్యార్థుల సమయానికి రెండు బస్సులు వేయడంతో సమస్య తీరిందని విద్యార్థులు మంత్రికి తెలిపారు. బస్సులు ఏర్పాటు చేసిన పొన్నంకు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పొన్నం మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకోవాలని, స్కూల్ లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంతేగాక త్వరలోనే మోడల్ స్కూల్ ను సందర్శిస్తానని మంత్రి తెలిపారు.

# వీ టి నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో పోషణ మాసం



**చింతపల్లి, సెప్టెంబర్ 23 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చింతపల్లి మండలం వీటి నగర్ సెక్టార్ పరిధిలోని హై స్కూల్ లో పోషణ మాసం లో భాగంగా ఎనీమియా క్యాంప్ నిర్వహించి కిషోరా బాలికలకు హెచ్ బి టెస్ట్ చేయడం జరిగింది. అదేవిధంగా కిశోర బాలికలకు రక్త హీనత రాకుండా తీసుకోవలసిన ఆహారం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమం లో సూపర్ వైజర్ సుగుణ, డాక్టర్ డిడిఎంహెచ్వో, ఏఎన్ఎం అంగన్వాడి టీచర్స్ లీలావతి, యాదమ్మ, స్వప్న, ప్రభావతి స్కూల్ టీచర్స్, పిల్లలు హాజరయ్యారు.

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** శాసనమండలి సభ్యులు మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డికి సోమవారం నాడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్టు మాజీ సర్పంచ్ ధనుంజయ గౌడ్, నాయకులు కమలాకర్ రెడ్డి, కిరణ్ గౌడ్, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# సమస్యలను తన దృష్టికి తీసుకురావాలి

## - మండల నాయకులకు సూచించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.



**మర్రిగూడ, సెప్టెంబర్ 23 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** మర్రిగూడ మండలం లోని వివిధ సమస్యలపై మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమవారం మండల పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల సమస్యలు రోడ్లు, విద్యుత్ ఇతర సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.బెల్ట్ షాపు ల పై సమగ్రమైన అధ్యయనం చేసి తన దృష్టికి తీసుకురావాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు.ఈ సమావేశంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మర్రిగూడ మండల మాజీ జిల్లా ప్రాదేశిక సభ్యులు మేదరి యాదయ్య, కొట్టాల మాజీ సర్పంచ్ గంట కవిత యాదయ్య లు పాల్గొన్నారు.

# వలకు చిక్కిన 20 కేజీల భారీ చేప

**కమ్మర్ / శాసనసభ** : కమ్మర్ పల్లిమండల కేంద్ర శివారులోని ఉప్లూర్ వెళ్లే దారిలో ఉన్న శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు వరద కాలువలో సోమవారం భారీ రవాటా చేప జాలరుల వలకు చిక్కింది.స్థానిక మత్స్యకారుడు ఉట్నూర్ రాజేష్ వరద కాలువలో చేపల వేట కోసం ఆదివారం సాయంత్రం వల వేసి ఉంచాడు. సోమవారం ఉదయం చేపల కోసం వేసిన వలను బయటకు తీయగా అందులో రాజేష్ కు 20 కేజీల భారీ చేప వలకు చిక్కింది. భారీ చేపను వల నుండి బయటకు తీసి ప్రతిరోజు చేపలను విక్రయించే ప్రదేశానికి తీసుకువచ్చాడు. తన వలకు చిక్కిన భారీ చేపను చూసి రాజేష్ ఎంతో మురిసిపోయాడు. చేపల కొనుగోలు కోసం వచ్చిన ప్రజలు కూడా వరద కాలువలో 20 కిలోల భారీ చేప దొరకడం చూసి ఆశ్చర్యపోయారు.



